ఐదేళ్ల జగన్ పాలనలో ఇబ్బందులు పడ్డాం

● చంద్రబాబు నాయుడు గెలుపు సందర్భంగా కేక్‌కట్ చేసిన పెన్షనర్లు



ప్రెస్‌క్లబ్‌లో కేక్‌కట్ చేసిన అసోషియేషన్ ఫర్ ఏపీ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ నాయకులు

యూసుఫ్‌గూడ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): ఐదేళ్లుగా గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు రకాలుగా ఇబ్బందులు పెట్టిందని, ఎంతో వేదనతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గెలుపునకు పెన్షనర్స్ అసోషియేషన్ కృషి చేశామని, అనూహ్య విజయంతో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం తమకు ఆనందాన్ని కలిగించిందని అసోషియేషన్ ఏపీ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ నాయకులు బి.లక్ష్మీకాంతం, నలిని మోమన్‌కుమార్, టీఎంబీ బుచ్చిరాజులు అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవుతున్న సందర్భంగా కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఎన్నో ఇబ్బందులు పెట్టారని, పెన్షనర్లను రివర్స్ పీఆర్సీ, పెన్షన్ల కోత, వేతన సవరణ, కరువు భత్యాల బాకీలు ఇవ్వక పోవడం, తమకు రావాల్సిన వాటి కోసం నిరసన ప్రదర్శన చేస్తే కేసులు బనాయించడంవల్ల అవస్థలు పడ్డామన్నారు. పెన్షనర్స్ అంతా ఒకటై టీడీపీ గెలుపునకు ప్రచారం చేశామని, చంద్రబాబు నాయుడు గెలవాలని ఆకాంక్షించామని, తమ కోరిక తీరిందని, తమ సమస్యలు కూడా తీరుతాయని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కేఎస్ఆర్ అంజనేయులు, వీవీ జనార్ధనరావు, టి.జనార్దన్, జె.వెంకటేశ్వరరెడ్డి, పి.శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అతివేగం ప్రమాదకరం

● డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే.. రూ. 5 వేలు జరిమానా, 3 నెలలు జైలు
● ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు



సదస్సులో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, పాల్గొన్న వైద్య విద్యార్థులు, సిబ్బంది

ఎర్రగడ్డ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): అతివేగం ప్రమాదకరమని, సాధారణ వేగం ప్రతి అవసరాన్ని తీరుస్తుందని, ట్రాఫిక్ నిబంధనలను పాటించి భవిష్యత్‌ను కాపాడుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ జి.శంకర్ రాజు సూచించారు. ఈఎస్ఐ ఆస్పత్రిలోని మెడికల్ కాలేజీలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ సిబ్బంది ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్‌రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారని, ఇది ప్రమాదకరమని అన్నారు. రోడ్డు ప్రమాదాల బారినపడి ప్రతి ఏటా వేలాది మంది మృత్యువాత పడుతున్నారని, కొన్ని వేల మంది క్షతగాత్రులు వికలాంగులుగా మారిపోతున్నారని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేస్తున్నా, ఎన్నో అవగాహన కార్యమాలు నిర్వహిస్తున్నా.. ఉల్లంఘనుల్లో ఎలాంటి మార్పు కనబడడంలేదని అన్నారు. 18 సంవత్సరములు నిండిన వారు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.

రూ. 5వేల వరకు జరిమానా..

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే ఒకప్పుడు రూ. 500 జరిమానా విధించేవారని, ప్రస్తుతం రూ. 5 వేల వరకు జరిమానా విధించడంతో పాటు.. 3 నెలలు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనంపై ట్రిబుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడితే రూ. 1200 జరిమానాతో పాటు.. 3నెలల పాటు లైసెన్స్ రద్దు చేస్తారన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో రైడర్‌తో పాటు.. పిలియన్ రైడర్ (వెనుక కూర్చున్న వ్యక్తి) తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ వచ్చి, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులతో పాటు ప్రొఫెసర్ ఎస్ సీతాలక్ష్మి, ఇన్‌చార్జి డాక్టర్ ఎం.రాధిక, డిప్యూటీ డైరెక్టర్ కాకాలి, అధికారులు అయాన్, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ సంగీతాయాదవ్

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

బంజారాహిల్స్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్‌లోని లేక్‌వ్యూ బంజారా ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం 115 లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పంపిణీ చేశారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పథకాలు, అభివృద్ధి పనులు ఆగిపోయాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం కోడ్ ముగిసిందని ఇక ప్రభుత్వ పరంగా జరగాల్సిన కార్యక్రమాలపై దృష్టి సారించనున్నట్టు చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం ఇచ్చేందుకు కూడా ఏర్పాట్లు చేస్తోందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్, షేక్‌పేట తహసీల్దార్ వై.అనితారెడ్డి, మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, రాములు చౌహాన్, మహేందర్‌బాబు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభా పురస్కాలు అందుకున్న ఆర్టీసీ ఉద్యోగులు

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు

ఏఎస్‌రావునగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): టీజీఆర్‌టీసీ సికింద్రాబాద్ రీజియన్ పరిధిలోని పలు డిపోలలో విధులు నిర్వహిస్తూ ఉత్తమ పనితీరు కనబరిచిన 24 మంది ఉద్యోగులకు శుక్రవారం అధికారులు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. రీజియన్ పరిధిలోని 11 డిపోలకు చెందిన 24 మంది ఉద్యోగులను ఇందుకు ఎంపిక చేశారు. కుషాయిగూడ డిపో ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వేంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై వారికి పురస్కారాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకు ఒకసారి విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన ఉద్యోగులను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించడానికి సంస్థ ఈ విధమైన పురస్కారాలు అందజేస్తుందని తెలిపారు. ఉద్యోగులు మరింత బాధ్యతగా, ఓర్పుతో విధులు నిర్వహిస్తూ సంస్థ ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని కోరారు. అనంతరం డిపో ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ హాలును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ కుశ్రాఖాన్, డిప్యూటీ ఆర్ఎం బీంరెడ్డి, పలు డిపోల మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్‌లు పాల్గొన్నారు.



చేపలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

మృగశిర కార్తె.. కొనుగోలుదారులతో చేపల మార్కెట్ కిటకిట

● కిలో కొర్రమీను రూ. 500 నుంచి 550కి విక్రయం

ముషీరాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మృగశిర కార్తె సందర్భంగా ముషీరాబాద్ చేపల మార్కెట్ కిటకిటలాడింది. శుక్రవారం తెల్లవారుజాము నుంచే అమ్మకాలు కొనసాగాయి. సాధారణ రోజులకంటే అధికంగా చేపలు దిగుమతి అయ్యాయి. బొచ్చె, రవ్వ చేపల ధరలను ప్రతిరోజు కన్నా రూ. 10 నుంచి 20 రూపాయలకు అధికంగా విక్రయించారు. కిలో చేపలు రూ. 120 నుంచి 130 పలికాయి. సాధారణ రోజుల్లో కిలో రూ. 400 నుంచి 450 రూపాయలు ఉండే కొర్రమీను మృగశిర కార్తె సందర్భంగా రూ. 500 నుంచి 550 రూపాయలకు విక్రయించారు. చేపలను శుభ్రం చేసి ముక్కలు చేసే వారికి సైతం మార్కెట్‌లో డిమాండ్ విపరీతంగా పెరిగింది. శనివారం చేప ప్రసాదం పంపిణీ చేస్తుండడంతో ప్రజలు పెద్దఎత్తున చేపలు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. శుక్రవారం అమ్మకాలు కొంత తగ్గాయన్నారు.

మాదిగలు పార్లమెంట్‌లో అడుగు పెట్టకూడదా?



మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు

యూసుఫ్‌గూడ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదానాలవల్ల మాదిగలకు అన్యాయం జరిగిందని, దీంతో కాంగ్రెస్ పార్టీకి తీవ్రనష్టం జరుగుతుందని, సీనియర్లమైన తమ లాంటి వారి సలహాలు తీసుకోకుండా అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా మాదిగలకు ఇవ్వకుండా మాదిగలకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన అన్నా రు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 80 లక్షల మంది మాదిగలు ఉంటే ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి మాట్లాడదామని పోతే 6 గంటలు ఎదు రు చూసినా కలవలేదని, తన నలభైఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత అవమానం ఎప్పుడూ జరగలేదని మోత్కుపల్లి నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. 40ఏళ్ల రాజకీయ జీవితం ఉన్న తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా ఎంపీ సీట్లు ఇచ్చుకోవడం దారుణమన్నారు. అందుకే ఎన్నికల్లో బలం లేని బీజేపీ ఎనిమిది స్థానాలు గెలిచిందన్నారు. ఒకే కుటుంబానికి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు ఇస్తారు.. మాదిక జాతికి ఒక్క సీటు ఇవ్వలేక పోతున్నారా.. మాదిగలు పార్లమెంట్‌లో అడుగుపెట్ట కూడదాని ప్రశ్నించా రు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా పునర్‌పరిశీలన చేసుకుని అందరికీ న్యాయం చేసే దిశగా తమ వంటి పెద్దల సలహాలు తీసుకోవాలన్నారు.

నిమ్స్‌లో అరుదైన సర్జరీ

● వ్యక్తి మెదడులో కణితి తొలగింపు



చికిత్స పొందిన రోగితో నిమ్స్ వైద్య బృందం

హైదరాబాద్ సిటీ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): క్లిష్టతరమైన సర్జరీని నిమ్స్ వైద్యులు విజయవంతంగా పూర్తిచేశారు. ఓ వ్యక్తికి మెదడులో ఏర్పడిన కణితిని తొలగించారు. సంగారెడ్డికి చెందిన నరహరి (35) విపరీతమైన తలనొప్పితో బాధపడుతున్నాడు. మందులు వాడినప్పటికీ ఉపశమనం కలగకపోవడంతో ఇటీవల ఆయన నిమ్స్ వైద్యులను సంప్రదించారు. న్యూరో సర్జరీ విభాగం డాక్టర్ వై.తిరుమల్ ఆయనకు ఎంఆర్ఐ, సిటి స్కానింగ్ పరీక్షలు చేశారు. మెదడు మధ్య భాగంలో అతి ముఖ్యమైన రక్త నాళాల మధ్యలో అత్యంత సంక్లిష్టమైన కణితి ఉన్నట్టు గుర్తించారు. అతనికి సర్జరీ చేసి తొలగించాల్సిన అవసరాన్ని కుటుంబ సభ్యులకు వివరించారు. దీంతో అతనికి ఆపరేషన్ కోసం అవసరమైన 3డీ వెనోగ్రామ్ పరీక్ష ద్వారా ప్రీ ఆపరేటివ్ ప్లానింగ్ చేశారు. గత వారం క్రానియోటమీ ఆక్సిపిటల్ ట్రాన్స్‌స్టెనోరియల్ అప్రోచ్ పద్ధతిలో డాక్టర్ తిరుమల్ వైద్యబృందం ఆపరేషన్ చేసి కణితిని తొలగించారు. దీంతో రోగి కొలుకున్నారు. ఈ ఆపరేషన్ చేసిన వైద్యులు తిరుమల్, నితిన్, విశాల్, దీపక్ తదితరులను డైరెక్టర్ నగరి బీరప్ప, న్యూరో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సుచంద, డాక్టర్ వంశీ క్రిష్ణ అభినందించారు.

మూత్రాశయానికి విన్సీ రోబోటిక్ సర్జరీ

పంజాగుట్ట, జూన్ 7(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ (ఏఐఎన్‌యూ)వైద్యులు సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. మూత్రాశయానికి పడిన అతిపెద్ద రంధ్రాన్ని డాక్టర్ విన్సీ రోబోటిక్ టెక్నాలజీ సాయంతో మూసివేశారు. అనంతపురం జిల్లాకు చెందిన 56ఏళ్ల మహిళ 35 ఏళ్లుగా మూత్రాశయానికి రంధ్రం పడడంతో మూత్రం నిలువక తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. సాధారణ ప్రసవం అయినప్పుడు ఆమె మూత్రాశయానికి పెద్ద రంధ్రం పడింది. వైద్యులకు చూపించుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల ఆమె భర్తకు మూత్రపిండాల్లో రాళ్లు రావడంతో వాటిని తీయించడానికి ఏఐఎన్‌యూ ఆస్పత్రికి వచ్చారు. అప్పుడు విషయాన్ని సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సయ్యద్ మహ్మద్ గౌస్‌కు తెలిపారు. అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీ సాయంతో మిల్లీమీటర్ల స్థాయి రంధ్రాలను కూడా వదలకుండా మొత్తం రంధ్రాన్ని చిన్నచిన్న కోతలతోనే ఆయన పూడ్చగలిగారు. అత్యంత సున్నితమైన కణజాలాలను జాగ్రత్తగా కుట్టారు. 35 ఏళ్లుగా మూత్రాశయ రంధ్రంతో బాధపడుతున్న ఆమె ప్రస్తుతం కొలుకున్నారని తెలిపారు. సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సారికా పాండ్యా, సిబ్బంది ఈశస్త్ర చికిత్సలో పాల్గొన్నారు.

పార్కుల శుభ్రతే లక్ష్యంగా పనిచేయాలి

● మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సేవ నాయక్

ఎర్రగడ్డ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): స్థానికంగా ఉన్న పార్కులను శుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా సంక్షేమ సంఘా లు పనిచేయాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సేవ నాయక్ అన్నారు. ఆయన ఇతర అధికారులు, సంక్షేమ సంఘం నాయకులతో కలిసి శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్‌లోని రాజీవ్‌నగర్ కాలనీ పార్కులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... పార్కుల్లో గ్రీనరీని పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లల పార్కుల్లో ఆట వస్తువుల ఏర్పాటు కోసం, అవసరమైన ప్రాంతాల్లో ఇసుక వేయడానికి, టైల్స్ వేయడానికి, అవసరమైన చోట్లలో చెట్లు నాటడానికి అంచనా వేసి వాటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వినయ సాగ ర్, ఉపాధ్యక్షులు ఎన్.భుజంగరావు, సభ్యులు ఎం.బద్రుద్దీన్, డీసీరెడ్డి పాల్గొన్నారు.

నీలోఫర్ ఆస్పత్రిలో ఆధార్ సెంటర్

ఖైరతాబాద్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ప్రధాన పోస్టాఫీసు ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని ప్రముఖ చిన్నపిల్లల ఆస్పత్రి నీలోఫర్‌లో ఆధార్ క్యాంపును ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.రామసుబ్బారెడ్డి సెంటర్‌ను ప్రారంభించారు. రోజూ ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటుందన్నారు. ఆస్పత్రి వైద్యులు డాక్టర్ జ్యోతి, సీఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించి పెళ్లి చేసుకుని వేధింపులు

● డబ్బులు తీసుకుని మోసం చేశాడని ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకుని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని డబ్బులు తీసుకుని వేరే మహిళలతో ఫోన్ చేయించి వేధిస్తున్నాడని ఓ మహిళ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కదులూరి కనకమహాలక్ష్మి, బిల్లాకుర్తి అప్పారెడ్డి ప్రేమించుకున్నారు. గతేడాది ఆగస్టులో వివాహం చేసుకుని మధురానగర్‌లో నివాసం ఉంటున్నారు. వివాహం అయిన నెల తర్వాత తనకు ఆర్థిక ఇబ్బందులు వచ్చాయని రూ. 30లక్షలు కావాలని అప్పారెడ్డి కనకమహాలక్ష్మిని అడిగాడు. ఆమె స్నేహితులు, బంధువుల వద్ద అప్పు తీసుకుని, బంగారం తాకట్టు పెట్టి క్రెడిట్ కార్డు ఉపయోగించి మొత్తం రూ.15 లక్షలు ఇచ్చింది. డబ్బులు తీసుకున్నాక ఆర్థిక ఇబ్బందులు పోవాలంటే చైనాకు వెళ్తానని చెప్పి 29-3-2024న వెళ్లాడు. అతడు వెళ్లిన రెండు రోజులకు మృదల బండారు అనే మహిళ ఫోన్ చేసి అప్పారెడ్డి తన భర్త అని, ఐదు సంవత్సరాల బాబు ఉన్నాడని చెప్పింది. వెంటనే అప్పారెడ్డికి ఫోన్ చేసి అడగగా అది అబద్ధమని, ఆమె నంబర్ బ్లాక్ చేయమని చెప్పాడు. నెల రోజులకు శ్రీకర్ సీత అనే మహిళ ఫోన్ చేసి అప్పారెడ్డి మోసగాడని, అతడిని వదిలేయాలని బెదిరించింది. దీంతో ఈ మహిళలు అప్పారెడ్డితో ఉండి తనను మోసం చేస్తున్నారని, న్యాయం చేయాలని కనకమహాలక్ష్మి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చోరీకి గురైన సెల్‌ఫోన్లు గుర్తింపు

● యజమానులకు అందజేసిన పోలీసులు



చోరీకి గురైన ఫోన్‌ను ఫిర్యాదు దారుడికి అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ పురేందర్‌రెడ్డి

బేగంపేట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): సీఈఐఆర్ విధానం ద్వారా చోరీకి గురైన సెల్‌ఫోన్లను సనత్‌నగర్ పోలీసులు స్వాధీనం చేసుకుని యజమానులకు శుక్రవారం అందజేశారు. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుమారు 17 ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ పురేందర్‌రెడ్డి మాట్లాడుతూ... గత సంవత్సరం ఏప్రిల్ నుంచి సెల్‌ఫోన్లు పోయాయంటూ పలువురు ఫిర్యాదు వచ్చాయని, దర్యాప్తు చేసి గతంలో 73 సెల్‌ఫోన్లను రికవరీ చేసి ఫిర్యాదు దారులకు అందజేశామన్నారు. తాజాగా శుక్రవారం మరో 17సెల్ ఫోన్లను దొంగల నుంచి స్వాధీనం చేసుకుని యజమానులకు అందజేశామన్నారు. చోరీకి గురైన ఫోన్లను ట్రాకింగ్ చేయడంలో చురుకుగా వ్యవహరించిన మహిళా కానిస్టేబుల్ గౌతమిని ఇన్‌స్పెక్టర్ పురేందర్ రెడ్డి అభినందించి రివార్డు అందజేశారు.

అదుపుతప్పి పడిపోయిన కూల్‌డ్రింక్స్ వాహనం



పడిపోయిన వాహనాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, తదితరులు

యూసుఫ్‌గూడ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ ఎన్ ఎస్‌బీ నగర్ వద్ద ప్రధాన రహదారిలో థమ్సప్ కూల్‌డ్రింక్స్ సరఫరా చేసే డీసీఎం వాహనం అదుపుతప్పి పడిపోయింది. విషయం తెలిసిన కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అక్కడికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఇక్కడ రోడ్డు ఆక్రమణలు చేయటం మరో పక్క వాటర్‌వర్క్స్ పైప్‌లైన్ ఉండటంతో వాహనం స్కిడ్ అయి పడిపోయినట్లు తెలిసింది. వెంటనే యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాణితో సంప్రదించి ఆక్రమణలు వెంటనే తొలగించాలని సూచించారు. అంతే కాకుండా జలమండలి మేనేజర్ రాజేందర్‌ను వాటర్‌పైప్‌లైన్ దెబ్బతింటుదని, దీనికి సరైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.



అనసూయమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బండారు దత్తాత్రేయ

చింతల అనసూయమ్మకు నివాళి

ఖైరతాబాద్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాతృమూర్తి చింతల అనసూయమ్మ పెద్ద కర్మను శుక్రవారం పీవీ నర్సింహారావు మార్గంలోని జలవిహార్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు పలువురు బీజేపీ నాయకులు అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, రాష్ట్ర నాయకులు మనోహర్‌రెడ్డి, చీకోటి ప్రవీణ్, వీరేందర్ గౌడ్, గౌతంరావు, శ్యాంసుందర్‌గౌడ్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



ట్రోఫీతో సంజన

టెన్నిస్ రన్నరప్‌గా సంజన

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆలిండియా టెన్నిస్ అసోసియేషన్ నిర్వహించిన జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ అమ్మాయి సంజన సిరిమల్ల ఫైనల్లో ఓడి, రన్నరప్‌గా నిలిచింది. శుక్రవారం శామీర్‌పేట్‌లోని యాష్ టెన్నిస్ అకాడమీలో జరిగిన ఫైనల్లో సంజన 3-6, 1-6తో సొనాల్ (మహారాష్ట్ర) చేతిలో ఓడింది. అంతకు ముందు జరిగిన సెమీస్‌లో సంజన 6-2, 6-1తో శైలీ టక్కర్‌పై గెలిచి, ఫైనల్‌లో ప్రవేశించింది.

వర్షాకాలం ప్రమాదాలు-జాగ్రత్తలపై అవగాహన!

● రేపు ఈవీడీఎం ఆధ్వర్యంలో శిక్షణ

హైదరాబాద్ సిటీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు నగరంలో ప్రమాదాలు జరుగుతుంటాయి. తెరిచిన మ్యాన్‌హోళ్లు, క్యాచ్‌పిట్లలో పడడం.. విద్యుత్‌షాక్.. నాలాల్లో ప్రమాదవశాత్తు పడిపోవడం.. చెట్టు.. కొమ్మలు విరిగిపడడంతో కొన్నిసార్లు కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో వర్షం పడినప్పుడు జాగ్రత్తగా ఉండడం ఎలా..? ప్రమాదాల బారిన పడకుండా ఎలా కాపాడుకోవాలి..? అత్యవసర పరిస్థితుల్లో ఏం చేయాలి..? అన్న దానిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్(ఈవీడీఎం) ఆధ్వర్యంలో బస్తీ వాసులు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 9వ తేదీన ఫతుల్లగూడలోని ట్రైనింగ్ సెంటర్‌లో వర్షాకాలం ప్రమాదాలు-జాగ్రత్తలపై అవగాహన, సమాచారంపై విపత్తుల నిర్వహణ విభాగం శిక్షణ ఇవ్వనుంది. వర్షం పడినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో ఎవరికి సమాచారం ఇవ్వాలి..? ఏం చేయాలి..? అన్న దానిపై అవగాహన కల్పించనున్నారు. బస్తీవాసులు, స్వచ్ఛంద సంస్థలు, ట్రేడ్ యూనియన్ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు కే శ్యాంసుందర్‌రెడ్డి (ఎస్ఎఫ్ఓ)ను 7981775687లో సంప్రదించాలని సూచించారు.

కస్తూర్బా పాఠశాలల మహిళా కార్మికులను ఆదుకోవాలి



విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కస్తూర్బా పాఠశాలల నాన్ టీచింగ్ ఉద్యోగులు

ఖైరతాబాద్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): తీవ్రమైన పనిభారంతో పాటు సెలవులు లేకుండా పనిచేస్తున్న కస్తూర్బా పాఠశాలల నాన్‌టీచింగ్ మహిళా స్టాఫ్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని ధర్నా చేశారు. శుక్రవారం సైఫాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ఐఎఫ్‌టీయూ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ మాట్లాడుతూ... నాన్‌టీచింగ్ వర్కర్స్ వేతనం రూ. 27 వేలకు పెంచాలన్నారు. విద్యా సంస్థల్లో పని భారంతో నలిగిపోతున్న వారికి గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా న్యాయం చేయాలని కోరారు. సంస్థలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న మహిళా కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. వారానికోరోజు సెలవు మంజూరు చేయాలని కోరారు. పేరుకు పార్ట్ టైం అయినా ఫుల్‌టైం ఉద్యోగాలు చేస్తున్నామన్నారు. ఏఎన్ఎంలకు వరుసగా మూడురోజుల నైట్ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంటా నాగయ్య, వై.గీత, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, ప్రతినిధులు రఫియా, లక్ష్మి, అనిత తదితరులు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య బట్టుకు అందించారు.

జీఓ10 రద్దు చేయాలి



ఐసీడీఎస్ డైరెక్టర్ క్రాంతి వెస్లీకి వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్

యూసుఫ్‌గూడ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్, హెల్పర్లు సుదీర్ఘంగా నిరవధికంగా చేసిన సమ్మెలో భాగంగా ఇచ్చిన హామీల ప్రకారం తమకు న్యాయం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్, హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం యూసుఫ్‌గూడలోని ఐసీడీఎస్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం డైరెక్టర్ క్రాంతి వెస్లీకి వినతి పత్రం అందజేశారు. అంగన్‌వాడీ టీచర్, హెల్పర్లకు గత ప్రభుత్వం 5-9-2024లో జీఓ 10 ఇచ్చిందని, ఇందులో 65 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్‌లో టీచర్‌లకు రూ.1లక్షా, హెల్పర్‌లకు రూ.50వేలు, ఏప్రిల్ 30వ తేదీకి 65సంవత్సరాలు నిండిన వారి వివరాలు సేకరించాలని పేర్కొన్నారన్నారు. అయితే అంగన్‌వాడీలు అక్టోబర్ 23లో సుదీర్ఘంగా 24 రోజుల పాటు నిరవదిక సమ్మె నిర్వహించామని, అప్పుడు చర్చల్లో భాగంగా అప్పటి మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్ సమక్షంలో రిటైర్మెంట్ బెనిఫిట్‌లో టీచర్లకు రూ. 2లక్షలు, హెల్పర్లకు రూ. 1లక్ష ఇస్తామని, 60సంవత్సరాలు నిండిన వారికి వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఇస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 3వతేదీ గత ప్రభుత్వం ఇచ్చిన జీవో 10 ప్రకారం మెమో జారీ చేసిందని, ఈ జీవోను వెంటనే రద్దు చేసి తమకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఐసీడీఎస్ డైరెక్టర్ క్రాంతి వెస్లీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.సునీత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, కోశాధికారి పి.మంగ, ఆఫీస్ బేరర్స్ ఇ.వెంకటమ్మ, పి.స్వర్ణ, జి.పద్మ, జి.కవిత, కోటేశ్వరి, రాష్ట్ర నాయకురాళ్లు వెంకటమ్మ, సుభద్ర, భానుమతి, రాజమని, రుక్మిణి, రమ, బాబాయి, మానమ్మ, చంద్రకళ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నార్సింగ్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): గంధంగూడలోని హిమగిరినగర్‌లో వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. తిమ్మారెడ్డి శుక్రవారం కూలి పనుల నిమిత్తం హిమగిరినగర్ వచ్చాడు. పారతో పనిచేస్తుండగా విద్యుత్ వైర్లకు తగలడంతో షాక్‌తో అక్కడికక్కడే మరణించాడు. ఘటనా స్థలాన్ని సీఐ హరికృష్ణ పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొంప ముంచిన క్రాస్ ఓటింగ్

● దక్కినట్టే దక్కి కమలానికి చేజారిన కంటోన్మెంట్

సికింద్రాబాద్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): మోదీ చరిష్మాతో ఈసారి ఎలాగైనా కంటోన్మెంట్‌ను కైవసం చేసుకుంటామని ఆశించిన కమలం పార్టీని క్రాస్ ఓటింగ్ కొంప ముంచింది. గ్రేటర్ హైదరాబాద్‌లోని మూడు లోక్‌సభ సీట్లలో విజయకేతనం ఎగురవేసిన బీజేపీ సిటీ నడిబొడ్డున ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో మాత్రం మరోసారి ద్వితీయ స్థానానికే పరిమితమైంది. అటు ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మాను, ఇటు లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్ గ్లామర్‌ను నియోజకవర్గ బీజేపీ సద్వినియోగపరచుకోలేకపోయిందన్న విమర్శలు వెలువడుతున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు కంటోన్మెంట్ నుంచి 64వేల 133 ఓట్లు రాగా, ఉపఎన్నిక బీజేపీ అభ్యర్థి వంశ తిలక్‌కు 40వేల 241 ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే బీజేపీలో దాదాపు 24వేల వరకు క్రాస్ ఓటింగ్ జరిగింది. రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు జరుగుతున్న సమయంలో తొలుత బాగా వెనుకబడిన అసెంబ్లీ సెగ్మెంట్ ఉప ఎన్నిక అభ్యర్థి వంశ తిలక్ ఆ తర్వాత పుంజుకోవడం, ఓ దశలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల కంటే ఆధిక్యత సాధించడం కమలం పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. అయితే కాంగ్రెస్ పార్టీకి 53,274 ఓట్లు రాగా, బీజేపీకి 40,241ఓట్ల వద్ద కౌంటింగ్ ముగిసింది. 13వేల ఓట్ల తేడాతో ఓడిపోయామని ఆవేదన చెందిన కమలం పార్టీ శ్రేణులను ఇదే సెగ్మెంట్ నుంచి లోక్‌సభ అభ్యర్థికి 64వేల ఓట్లు పోల్ కావడం, కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి కంటే దాదాపు 19వేల ఓట్లు మెజారిటీ దక్కడంతో నివ్వెరపోయారు. లోక్‌సభ విషయానికి వస్తే కంటోన్మెంట్ నుంచి తమ అభ్యర్థి గెలిచి, ఉప ఎన్నికలో మాత్రం 13వేల ఓట్ల తేడాతో ఓడిపోవడంతో 'క్రాస్ ఓటింగ్ జరిగిందన్న రూఢీకి వచ్చేశారు.

ఇంత బలాన్ని ఊహించలేని స్థానిక నాయకత్వం!

హైదరాబాద్ జిల్లాలోని ఏకైక ఎస్సీ సెగ్మెంట్ కావడంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి పోటీ చేసేందుకు బీజేపీ నుంచి పలువురు అభ్యర్థులు క్యూ కట్టారు. కంటోన్మెంట్ కమలం టిక్కెట్ కోసం డజనుకుపైగా అభ్యర్థులు పోటీ పడ్డారు. అయితే గత రెండుసార్లు ఇక్కడి నుంచి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి శ్రీగణేష్‌కే టికెట్ కేటాయించనున్నట్టు విస్తృతంగా ప్రచారం జరిగింది. అధికారిక ప్రకటన వెలువడకపోయినప్పటికీ, ఎన్నికల హడావిడి మొదలైనప్పటి నుంచి నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో శ్రీగణేష్ విస్తృతంగా పర్యటించారు. ఆయన వెంటే పార్టీ ముఖ్య నాయకులు, కేడర్ కూడా తిరిగారు. చివరకు లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొన్న అనేక సభలు, సమావేశాలు, పాదయాత్రల్లో సైతం శ్రీగణేష్ పాల్గొన్నారు. దాంతో లోక్‌సభకు ఈటల, అసెంబ్లీ ఉప ఎన్నికకు గణేష్ పోటీ చేస్తున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లిపోయింది. అయితే చివరి నిమిషంలో గణేష్ కమలం పార్టీకి గుడ్‌బై చెప్పి, హస్తం గూటికి చేరారు. దాంతో బీజేపీ నాయకత్వం మొదలు కేడర్ వరకు విస్మయం చెందారు. మరికొద్ది రోజుల్లో పోలింగ్ జరుగుతుందన్న దశలో మళ్లీ అభ్యర్థి వేటలో పడవలసిన పరిస్థితి ఏర్పడింది.

కీలక నాయకుల అసంతృప్తి.. ప్రచారానికి దూరం!

కనీసం ఇప్పుడైనా స్థానికునికి అవకాశం కల్పించాలని, అటు ప్రజల్లో గుర్తింపు, ఇటు పార్టీకి పనిచేస్తున్న నాయకునికి ఛాన్స్ ఇవ్వాలని ఆశావహులు పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. అయితే వారి విజ్ఞప్తులను అధిష్ఠానం పక్కన పెట్టింది. కంటోన్మెంట్ ప్రజలకు అంతగా పరిచయం లేని నాయకుడిని బరిలోకి దింపిందని, దాంతో నియోజకవర్గ పార్టీలోని కీలక నాయకులు అసంతృప్తి చెందారని, వారు లోక్‌సభ ఎన్నికవరకు సీరియస్‌గా పనిచేసి, అసెంబ్లీ విషయాన్ని పట్టించుకోలేదన్న వాదనలు కమలం పార్టీలో వినిపిస్తున్నాయి. తమ అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కుతుందో, లేదోనన్న డిఫెన్స్‌లో పలువురు నాయకులు పడిపోయారని, అందుకే అసెంబ్లీ ఉపఎన్నికలో పోరాటపటిమను ప్రదర్శించలేకపోయారని కంటోన్మెంట్ బీజేపీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకుడు పేర్కొన్నారు. క్రాస్ ఓటింగ్ జరుగుతుందేమోనన్న టాక్ తొలుత నుంచే ఉందని, దానిని పరిశీలనలోకి తీసుకుని, జాగ్రత్తలు తీసుకుని ఉంటే అసెంబ్లీ సీటును కైవసం చేసుకుని ఉండేవారమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత అంతర్మథనం ప్రారంభమైందని, మోదీ చరిష్మా, ఈటల గ్లామర్ మరీ ఇంత తీవ్ర స్థాయిలో ఉంటుందని అంచనా వేయడంలో స్థానిక నాయకత్వం విఫలం చెందినట్టు మరో నాయకుడు అభిప్రాయపడ్డారు. మరింత కష్టపడి ఉంటే కంటోన్మెంట్‌లో చరిత్ర సృష్టించి ఉండేవారమని పార్టీ శ్రేణులు ప్రస్తుతం తర్జనభర్జనలు పడుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.


అడ్డగుట్టలో ఐద్వా కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

అడ్డగట్టలో ఉచిత వైద్య శిబిరం

అడ్డగుట్ట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): లేబర్ కార్డుదారులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీపీఎం సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి ఎం.అజయ్ బాబు సూచించారు. శుక్రవారం అడ్డగుట్టలోని ఐద్వా కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖ మెడికల్ డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చి వైద్యులు భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు లేబర్ కార్డులు కలిగి ఉన్నవారికి వైద్య శిబిరం నిర్వహించడమే గాకుండా, మెడికల్ టెస్టులు చేయించి మందులు రాశారు. ఇలాంటి క్యాంప్‌లు బస్తీలకు వస్తే ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ క్యాంప్‌లో డాక్టర్ కిషోర్, మెడికల్ సిబ్బంది విజయ్‌రాజ్, స్టాఫ్ నర్సు అనుపమ, అంజమ్మ, ఫాతిమా, స్వరూప, రాజన్న, యాదగిరిలు పాల్గొన్నారు.

వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి కార్మిక విభాగం

రాష్ట్ర అధ్యక్షుడిగా గోగుల స్వామి

అడ్డగుట్ట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి కార్మిక విభాగం అధ్యక్షుడిగా తుకారాంగేట్ వడ్డెర బస్తీకి చెందిన గోగుల స్వామి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర్ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవీ బాధ్యత అప్పగించిన ఆ సంస్థ ముఖ్య నాయకులు తమ్మిశెట్టి శివకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు.

వర్షాకాలం ప్రమాదాలు జాగ్రత్తలపై అవగాహన

● రేపు ఈవీడీఎం ఆధ్వర్యంలో శిక్షణ

హైదరాబాద్ సిటీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు నగరంలో ప్రమాదాలు జరుగుతుంటాయి. తెరిచిన మ్యాన్‌హోళ్లు, క్యాచ్‌పిట్లలో పడడం.. విద్యుత్‌షాక్.. నాలాల్లో ప్రమాదవశాత్తు పడిపోవడం.. చెట్లు.. కొమ్మలు విరిగిపడడంతో కొన్నిసార్లు కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో వర్షం పడినప్పుడు జాగ్రత్తగా ఉండడం ఎలా..? ప్రమాదాల బారిన పడకుండా ఎలా కాపాడుకోవాలి..? అత్యవసర పరిస్థితుల్లో ఏంచేయాలి..? అన్నదానిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఈవీడీఎం) ఆధ్వర్యంలో బస్తీ వాసులు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈనెల 9వ తేదీన ఫతుల్లగూడలోని ట్రైనింగ్ సెంటర్‌లో వర్షాకాలం ప్రమాదాలు-జాగ్రత్తలపై అవగాహన, సమాచారంపై విపత్తుల నిర్వహణ విభాగం శిక్షణ ఇవ్వనుంది. వర్షం పడినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో ఎవరికి సమాచారం ఇవ్వాలి..? ఏం చేయాలి..? అన్నదానిపై అవగాహన కల్పించనున్నారు. బస్తీ వాసులు, స్వచ్ఛంద సంస్థలు, ట్రేడ్ యూనియన్ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు కే.శ్యాంసుందర్‌రెడ్డి (ఎస్ఎఫ్ఓ)ను 7981775687లో సంప్రదించాలని సూచించారు.


వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ నరసింహన్ కన్నన్

విద్యుత్ కార్యాలయాన్ని కౌకూర్‌లో ఏర్పాటు చేయాలి

తిరుమలగిరి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కౌకూరులో ఉన్న విద్యుత్ కార్యాలయాన్ని యదావిధిగా అదే ప్రాంతంలో తిరిగి ఏర్పాటుచేయాలని కోరుతూ శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నరసింహన్ కన్నన్ విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కౌకూర్ నుంచి ఓల్డ్ అల్వాల్ మచ్చబొల్లారం తరలించడంతో పౌరులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. వెంటనే కార్యాలయాన్ని తిరిగి పాత ప్రాంతంలోకి మార్చాలని డిమాండ్ చేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్, జీవీ.బాలరాజ్, హనుమంతు రావు, రషీద్, సుశీల్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ఎంఎంటీఎస్ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం బొల్లారం - కావెలరీ బ్యారెక్స్ వద్ద శుక్రవారం గుర్తుతెలియని 40 ఏళ్ల వ్యక్తి ఎంఎంటీఎస్ రైలు ఢీకొని బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడు నీలం రంగు చొక్కా, నీలం రంగు జీన్స్ ప్యాంట్ ధరించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


లిబర్టీ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ కేబుల్‌పై తాచు పాము

కేబుల్ వైర్‌పై తాచు పాము భయంతో స్తంభించిన ట్రాఫిక్

రాంనగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): లిబర్టీ చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కేబుల్‌పై తాచుపాము కలకలం సృష్టించింది. వాహనదారులు భయాందోళనకు గురై వాహనాలను ఎక్కడికక్కడే నిలిపివేయడంతో ట్రాఫిక్ జామ్ అయింది. స్థానికులు, వాహనదారులు పాములను సెల్‌ఫోన్లలో వీడియో తీశారు. కొద్ది సేపటి తర్వాత కిందకు వచ్చి వెళ్లిపోయింది. దీంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.


కొనుగోలుదారులతో చేపల మార్కెట్ కిటకిట

కిలో కొర్రమీను రూ.550

ముషీరాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మృగశిర కార్తె సందర్భంగా ముషీరాబాద్ చేపల మార్కెట్ కిటకిటలాడింది. శుక్రవారం తెల్లవారుజాము నుంచే అమ్మకాలు కొనసాగాయి. సాధారణ రోజులకంటే అధికంగా చేపలు దిగుమతి అయ్యాయి. బొచ్చె, రవ్వ చేపల ధరలను ప్రతిరోజు కన్నా రూ.10 నుంచి 20 రూపాయలకు అధికంగా విక్రయించారు. కిలో చేపలు రూ.120 నుంచి 130 పలికాయి. సాధారణ రోజుల్లో కిలో రూ.400 నుంచి 450 రూపాయలు ఉండే కొర్రమీను మృగశిర కార్తె సందర్భంగా రూ.500 నుంచి 550 రూపాయలకు విక్రయించారు. చేపలను శుభ్రం చేసి ముక్కలు చేసేవారికి సైతం మార్కెట్‌లో డిమాండ్ విపరీతంగా పెరిగింది. శనివారం చేప ప్రసాదం పంపిణీ చేస్తుండడంతో ప్రజలు పెద్దఎత్తున చేపలు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. శుక్రవారం అమ్మకాలు కొంత తగ్గాయన్నారు.

వాటర్‌బోర్డు పూర్వపు అధికారుల ఆత్మీయ సమావేశం

హైదరాబాద్ సిటీ, జూన్7 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డులోని ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ డివిజన్ - 7 మారేడ్‌పల్లిలో పనిచేసిన రిటైర్డ్ అధికారులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించుకున్నారు. శుక్రవారం మహేంద్రహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ డివిజన్‌లో గతంలో జీఎం, డీజీఎం, మేనేజర్లుగా పనిచేసి పదవీ విరమణ పొందిన అధికారులంతా హాజరయ్యారు. అందరూ కలుసుకుని తాము పనిచేసిన సమయంలో జరిగిన సన్నివేశాలు, గతస్మృతుల్ని నెమరువేసుకున్నారు. సమావేశం అనంతరం పూర్వపు అధికారులతోపాటు.. వేసవిలో నీటి సరఫరా, ట్యాంకర్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు మెమొంటోలు అందజేశారు. మారేడ్‌పల్లి జీఎం వినోద్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్లు రవికుమార్, స్వామి, సీజీఎం ప్రభుతో పాటు శ్రీధర్ బాబు, వెంకటేశ్వర్లు, ఆనంద్ స్వరూప్, ప్రభాకర్ పాల్గొన్నారు.

టెన్నిస్ రన్నరప్‌గా సంజన

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆలిండియా టెన్నిస్ అసోసియేషన్ నిర్వహించిన జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ అమ్మాయి సంజన సిరిమల్ల ఫైనల్లో ఓడి, రన్నరప్‌గా నిలిచింది. శుక్రవారం శామీర్‌పేట్‌లోని యాష్ టెన్నిస్ అకాడమీలో జరిగిన ఫైనల్లో సంజన 3-6, 1-6తో సొనాల్ (మహారాష్ట్ర) చేతిలో ఓడింది. అంతకుముందు జరిగిన సెమీస్‌లో సంజన 6-2, 6-1తో శైలీ టక్కర్‌పై గెలిచి, ఫైనల్‌లో ప్రవేశించింది.


సంజన

ప్రేమించి పెళ్లి చేసుకుని వేధింపులు

● డబ్బులు తీసుకుని మోసం చేశాడని ఫిర్యాదు

యూసు్ఫగూడ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకుని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని డబ్బులు తీసుకుని వేరే మహిళలతో ఫోన్ చేయించి వేధిస్తున్నాడని ఓ మహిళ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కదులూరి కనకమహాలక్ష్మి, బిల్లాకుర్తి అప్పారెడ్డి ప్రేమించుకున్నారు. గతేడాది ఆగస్టులో వివాహం చేసుకుని మధురానగర్‌లో నివాసం ఉంటున్నారు. వివాహం అయిన నెల తర్వాత తనకు ఆర్థిక ఇబ్బందులు వచ్చాయని రూ.30లక్షలు కావాలని అప్పారెడ్డి కనకమహాలక్ష్మిని అడిగాడు. ఆమె స్నేహితులు, బంధువుల వద్ద అప్పు తీసుకుని, బంగారం తాకట్టు పెట్టి క్రెడిట్ కార్డు ఉపయోగించి మొత్తం రూ.15లక్షలు ఇచ్చింది. డబ్బులు తీసుకున్నాక ఆర్థిక ఇబ్బందులు పోవాలంటే చైనాకు వెళ్తానని చెప్పి 29-3-2024న వెళ్లాడు. అతడు వెళ్లిన రెండు రోజులకు మృదల బండారు అనే మహిళ ఫోన్ చేసి అప్పారెడ్డి తన భర్త అని, ఐదు సంవత్సరాల బాబు ఉన్నాడని చెప్పింది. వెంటనే అప్పారెడ్డికి ఫోన్ చేసి అడగగా అది అబద్ధం అని, ఆమె నంబర్ బ్లాక్ చేయమని చెప్పాడు. నెల రోజులకు శ్రీకర్ సీత అనే మహిళ ఫోన్ చేసి అప్పారెడ్డి మోసగాడని, అతడిని వదిలేయాలని బెదిరించింది. దీంతో ఈ మహిళలు అప్పారెడ్డితో ఉండి తనను మోసం చేస్తున్నారని, న్యాయం చేయాలని కనకమహాలక్ష్మి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

యూనివర్సిటీల వైస్ చాన్స్‌లర్ నియామకాల్లో క్రిస్టియన్ మైనార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

తార్నాక, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేసే యూనివర్సిటీల వైస్ చాన్స్‌లర్ నియామకాల్లో క్రిస్టియన్ మైనార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చిస్, చర్చి ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్, క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఓయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైస్ చాన్స్‌లర్ నియామకాల్లో క్రిస్టియన్ మైనార్టీలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు.


న్యూఅశోక్‌నగర్ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు

ఎమ్మార్పీఎస్ ఒక సామాజిక ఉద్యమం

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)

బౌద్ధనగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ముప్పై వసంతాల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుని జూలై 7వ తేదీన వరంగల్‌లో తలపెట్టిన మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చింది. పార్శిగుట్ట న్యూఅశోక్‌నగర్ కమ్యూనిటీహాలులో శుక్రవారం ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల హైదరాబాద్ జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలో సుదీర్ఘకాలంపాటు కొనసాగుతున్న ఒక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ అన్నారు. ముప్పై సంవత్సరాల కాలంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు రాజీలేని పోరాటం చేస్తూ దళిత, పేదవర్గాల పక్షాన నిలబడి, అనేక ఉద్యమాలు చేపట్టి ఫలితాలు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్‌కే దక్కుతుందన్నారు. ఈ ఆత్మగౌరవ కవాతుకు హైదరాబాద్ జిల్లాలోని మాదిగలు, యువకులు బస్తీల నుంచి పెద్దఎత్తున తరలిరావాలన్నారు. హైదరాబాద్ జిల్లా నాయకత్వంలో ఈనెల రోజుల సమయంలో అహర్నిశలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. జూలై ఆరవతేదీన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ పూర్తి చేసుకొని తెల్ల చొక్కా, నల్లప్యాంట్ డ్రెస్ కోడ్‌తో వరంగల్‌లో జరిగే కవాతుకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు టీవీ నర్సింహారావు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సాంసంగ్‌రాజు, ముఖ్యనాయకులు లక్ష్మణ్‌మాదిగ, సోమశేఖర్‌మాదిగ, హైదరాబాద్ జిల్లా అధికారప్రతినిధి డప్పు మల్లికార్జున్, నాయకులు వీఎస్ రాజు, వేల్పుల విష్ణు, గజ్జల రాజశేఖర్, వేణుగోపాల్, శ్రీనివాస్, సునీల్, కొమ్ము శేఖర్, సూరారం సుజాతమాదిగ తదితరులు పాల్గొన్నారు


అడ్డగుట్టలో టీఎండీ సమావేశంలో ప్రతినిధులు

ఆసైన్డ్ భూములు కాపాడుకుందాం

● టీఎండీ వ్యవస్థాపక అధ్యక్షుడు దేవని సతీష్

అడ్డగుట్ట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజా సమస్యల్ని పరిష్కరించేందుకు తమ తెలంగాణ మాదిగ దండోరా కార్యాచరణ ప్రకటిస్తామని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దేవని సతీష్ సూచించారు. శుక్రవారం అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్‌రాం కమ్యూనిటీ హాలులో నిర్వహించిన తెలంగాణ మాదిగ దండోరా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల భూముల్ని ఆక్రమించుకున్న కబ్జాదారుల నుంచి భూములు స్వాధీనం చేసుకుని, బాధితులకు అప్పగించేందుకు తమ సంఘం పనిచేస్తుందన్నారు. తెలంగాణ మాదిగ దండోరా భవిష్యత్తు కార్యాచరణకు పలు సూచనలు ఇచ్చామన్నారు. ఈనెల 29న అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్ రాం భవన్, బంజారా భవన్‌లో జరిగే సమీక్షా సమావేశానికి రాష్ట్ర కమిటీతోపాటు అన్ని నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దైద శ్యాంసుదర్, సెంట్రల్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోజెస్, ఉత్తర తెలంగాణ ఇన్‌చార్జి రామచంద్రం, దక్షిణ తెలంగాణ ఇన్‌చార్జి బొల్లపల్లి సైదులు, హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు రాము, రాష్ట్ర యువజన అధ్యక్షుడు గాదపాటి వినయ్‌కుమార్, జనగాం జిల్లా అధ్యక్షుడు దైద సందీప్, సిద్ధిపేట్ జిల్లా అధ్యక్షుడు ఎనగందుల యాదగిరి, వనపర్తి జిల్లా పానిగంటి రామన్న, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మిద్దే మల్లేష్, మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము బిక్షపతి, నల్గొండ జిల్లా అధ్యక్షుడు తీగల రాజు, మెడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు బైండ్ల ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవ, ముస్లింలకు షెడ్యూల్ కులాల హోదా ఇచ్చి కులగణన చేపట్టాలి

● దళిత క్రైస్తవ దండోర జాతీయ కన్వీనర్ ప్రొ.గాలి వినోద్ కుమార్


దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొ.గాలి వినోద్ కుమార్

తార్నాక, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవులు, ముస్లింలకు షెడ్యూల్ కులాల హోదా ఇచ్చి కులగణన చేపట్టాలని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొ.గాలి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం తార్నాకలోని తన ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బుద్దిస్ట్, సిక్కు మతస్థులకు షెడ్యూల్ కులాల హోదా ఇచ్చి కుల రిజర్వేషన్లను పరిరక్షించినట్లే, రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవులు, ముస్లింలకు షెడ్యూల్ కులాల హోదా ఇచ్చి కుల రిజర్వేషన్లను కాపాడుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన దళిత ముస్లిం, క్రైస్తవులకు కులపరమైన రిజర్వేషన్లను కల్పించాలని మండల కమిషన్ నుంచి మొదలుకుంటే జాతీయ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కమిషన్లు సిఫారసు చేసినా ఇప్పటివరకు వారికి న్యాయం జరగలేదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన దళిత ముస్లిం, క్రైస్తవులకు కులపరమైన రిజర్వేషన్లు వర్తించేవిధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కులగణనను చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ కమిషన్‌కు రిజిస్టర్ పోస్టు ద్వారా లేఖ పంపించడం జరిగిందని తెలిపారు.

అతివేగం ప్రమాదకరం

● ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి
● డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే.. రూ.5 వేలు జరిమానా, 3 నెలలు జైలు
● ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

ఎర్రగడ్డ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): అతివేగం ప్రమాదకరమని, సాధారణ వేగం ప్రతి అవసరాన్ని తీరుస్తుందని, ట్రాఫిక్ నిబంధనలను పాటించి భవిష్యత్‌ను కాపాడుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ జి.శంకర్ రాజు సూచించారు. ఈఎస్ఐ ఆస్పత్రిలోని మెడికల్ కాలేజీలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ సిబ్బంది ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్‌రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారని, ఇది ప్రమాదకరమని అన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రతి ఏటా వేలాది మంది మృత్యువాత పడుతున్నారని, కొన్ని వేల మంది క్షతగాత్రులు వికలాంగులుగా మారిపోతున్నారని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేస్తున్నా, ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. ఉల్లంఘనుల్లో ఎలాంటి మార్పు కనబడడం లేదని అన్నారు. 18 సంవత్సరవయులు నిండిన వారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.


సదస్సులో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, పాల్గొన్న వైద్య విద్యార్థులు, సిబ్బంది

రూ. 5వేల వరకు జరిమానా..

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే ఒకప్పుడు రూ.500 జరిమానా విధించేవారని, ప్రస్తుతం రూ.5వేల వరకు జరిమానా విధించడంతో పాటు.. 3 నెలలు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనంపై ట్రిబుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడితే రూ.1200 జరిమానాతో పాటు.. 3నెలల పాటు లైసెన్స్ రద్దు చేస్తారన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో రైడర్‌తో పాటు.. పిలియన్ రైడర్ (వెనుక కూర్చున్న వ్యక్తి) తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ వచ్చి, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులతో పాటు ప్రొఫెసర్ ఎస్.సీతాలక్ష్మి, ఇన్‌చార్జి డాక్టర్ ఎం.రాధిక, డిప్యూటీ డైరెక్టర్ కాకాలి, అధికారులు అయాన్, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

డెకాయ్ ఆపరేషన్లతో పోకిరీల భరతం

● 15 రోజుల్లో 76 మందిని పట్టుకున్న షీటీమ్స్
● పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు

హైదరాబాద్ సిటీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రాచకొండ షీటీమ్స్ సిబ్బంది మహిళలను వేధిస్తున్న పోకిరీల భరతంపడుతున్నారు. గడిచిన 15 రోజుల్లో 76మందిని అదుపులోకి తీసుకున్న షీటీమ్స్ వారిపై కేసులు నమోదు చేశారు. వారిలో 20మంది మైనర్లు కూడా ఉండటం గమనార్హం.

బహిరంగ ప్రదేశాల్లో ప్రేమపేరుతో యువతుల వెంటపడుతూ, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నవారిని డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిని శుక్రవారం ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి.ఉషా విశ్వనాథ్ తెలిపారు. మే 1 నుంచి 15 వరకు 101 ఫిర్యాదులు అందాయని వాటిపై విచారణ జరిపి 76మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిలో లైంగిక వేధింపులకు పాల్పడిన 11మందిపై క్రిమినల్ కేసులు, 47మందిపై పెట్టీ కేసులు నమోదు చేశామని, మిగతా వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు.

స్నానం చేస్తుండగా వీడియో తీసి, లైంగిక వేధింపులకు పాల్పడడంతోపాటు, డబ్బు డిమాండ్ చేసిన యువకుడిపై, ప్రేమపేరుతో యువతిని మోసం చేసిన యువకుడిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపామన్నారు. అంతే కాకుండా మే 1 నుంచి 15 వరకు రాచకొండ షీటీమ్స్ ఆధ్వర్యంలో 30 ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 4,425 మందికి మహిళా చట్టాలు, హక్కులు, నేరాల గురించి ఫిర్యాదు చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు.

నిర్భయంగా ఫిర్యాదు చేయండి


రాచకొండ సీపీ తరుణ్ జోషి

మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నాం. బాలికలను, మహిళలను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టే ప్రసక్తి లేదు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, విచారణ జరుపుతాం కాబట్టి, ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే నిర్భయంగా ఫిర్యాదు చేయండి. బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్, మెట్రోస్టేషన్, స్కూల్, కాలేజీ, మార్కెట్ వంటి బహిరంగ ప్రదేశాల్లో షీ టీమ్స్ మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నాయి. స్వయంగా ఫిర్యాదు చేయడానికి రాలేని వారు ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చు.